RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 99 | పేజీలు : 4 | ఆదివారం 11 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



కపిలేశ్వరపురం వచ్చిన చిరంజీవి.. కూటమి ప్రభుత్వ పాలనపై వ్యాఖ్యలు



ఆఫ్రికా తీరంలో పెను విషాదం..

- పడవ ప్రమాదంలో 109 మంది మృతి
- ఆఫ్రికా తీరంలో వలసదారులతో వెళుతున్న పడవ బోల్తా
- ప్రమాదంలో 15 మంది చిన్నారులతో సహా 109 మంది మరణం
- మరో 116 మంది ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు
- జిబౌటి నుంచి యెమెన్‌కు వెళుతుండగా జరిగిన ఘోర దుర్ఘటన
- 80 మందిని అధికారులు కాపాడగా, సహాయక చర్యలు చేపట్టిన ఐఓఎం

వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం


రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ స్పష్టం
వైసీపీ మద్దతుదారులు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు కేటాయించామని వెల్లడి
రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
గత వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని పార్టీ రంగుల కోసం దుర్వినియోగం చేసిందని విమర్శ



అమరావతి

"వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం. మేం అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూస్తున్నాం. ఏ పార్టీ బతకాలనేది కాదు, వ్యవస్థలు బతకాలి, గ్రామాలు బాగుపడాలి, ప్రజల జీవితాలు మెరుగుపడాలి. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత, వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకున్నాను" అని ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో "అడవితల్లి బాట 2.0" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తాము బాధ్యతలు స్వీకరించాక వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు విడుదల చేశామని, తమకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రూ.2,052 కోట్ల అంచనా వ్యయంతో 2,569 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర - మిగతా3లో

అమ్మవారి ఆశీస్సులతో ఏపీ సుభిక్షంగా వర్ధిల్లాలి



- ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు దసరా నవరాత్రుల శుభాకాంక్షలు
- అధర్మంపై ధర్మం గెలిచిన పండుగ దసరా అని వ్యాఖ్య
- ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్ష
- రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడి

అమరావతి

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం (అక్టోబరు 11) ప్రారంభమవుతున్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీక అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేడు ప్రారంభమవుతున్న శరన్నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆరాధించడం మన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి" అని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని చంద్రబాబు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. హిందూ సంప్రదాయంలో దసరా పండుగకు, శరన్నవరాత్రి ఉత్సవాలకు ఉన్న ప్రాధాన్యతను ఆయన తన మాటల్లో గుర్తుచేశారు.



ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానంలో కలకలం

- శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్
- ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానంలో అగ్నిప్రమాదం
- హైదరాబాద్‌కు అత్యవసరంగా మళ్లింపు
- ప్రయాణికుడి పవర్ బ్యాంక్ కారణంగా చెలరేగిన మంటలు
- వెంటనే అప్రమత్తమై మంటలార్పిన విమాన సిబ్బంది
- ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని వెల్లడి

జగన్ అందుకే తప్పుడు కథనాలు, కార్టూన్లతో తప్పుదోవ పట్టిస్తున్నారు



ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన చేస్తున్నారన్న మంత్రి
ఈడీ విచారణకు రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ
వివేకా హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని తీవ్ర విమర్శలు
అవినీతి సొమ్ముతో పెట్టిన సాక్షి పత్రికతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
కేసుల విచారణ వేగవంతం చేసి నిజాలు బయటపెట్టాలని మంత్రి రవీంద్ర డిమాండ్

బాధితులను తీసుకొస్తా..



రామచందర్ రావుకు పొన్నం సవాల్..

ఓటు హక్కు కోల్పోయిన బాధితులను ఆధారాలతో సహా తీసుకొచ్చి చూపిస్తా

తేదీ, సమయం చెప్పండి.. ఎన్నికల సంఘం రికార్డులతో సహా వాస్తవాలను నిరూపిస్తా

తన ఓటును కూడా తొలగించేందుకు ప్రయత్నం జరిగింది

హైదరాబాద్

హైదరాబాద్: తెలంగాణలో ఓటర్ల జాబితా వివాదంపై రాజకీయ వేడి పెరుగుతోంది. ఓటు హక్కు కోల్పోయిన బాధితులను ఆధారాలతో సహా తీసుకొచ్చి చూపిస్తానంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తేదీ, సమయం చెప్పండి.. ఎన్నికల సంఘం రికార్డులతో సహా వాస్తవాలను నిరూపిస్తా అని ప్రకటించారు. పోలీసు బలగాలతో అరెస్టులు చేయించడం కాదని, ఓట్లు తొలగించబడ్డాయని చెబుతున్న బాధితులను నేరుగా తీసుకొచ్చి చూపిస్తానని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా - మిగతా3లో



రైతు పట్ల అనుచిత వ్యాఖ్యలు.. గజ్వేల్ తహసీల్దార్‌పై సస్పెన్షన్ వేటు

- "పురుగుల మందు తాగలేదా?" అంటూ అధికారి చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్
- ప్రజ్ఞాగ్రహం వెల్లువెత్తడంతో విచారణకు ఆదేశించిన కలెక్టర్
- ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ

సామాన్యులపై మరో బండ

- పెరిగిన కూరగాయల ధరలు..
- కూరగాయల ధరలు భారీగా పెరుగుతున్నాయి.
- గత కొంతకాలంగా దేశంలో నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతున్నాయి.
- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు నెలకొంది.
- ఈ కరువు పరిస్థితుల వల్ల పంట సాగుకు రైతులు దూరమయ్యారు
- పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం కూడా సరుకుల ధరలు పెరగడానికి కారణంగా చెప్పవచ్చు.



హైదరాబాద్

దేశంలో ఎల్‌నినో ప్రభావంతో కూరగాయలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఉల్లిపాయల నుంచి వంట నూనె వరకు వంటిల్లో ఉపయోగించే ప్రతీ వస్తువు ధర పెరుగుతోంది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల నెలవారీ ఇంటి ఖర్చు పెరుగుతోంది. దీనికి తోడు అంతర్జాతీయంగా నెలకొన్న ఘర్షణ వాతావరణంతో సరుకు రవాణాలో అంతరాయం, దేశంలో పెట్రోల్, డీజిల్, ధరలు పెరగడంతో నిత్యావసర సరుకులపై ప్రభావం పడుతోంది. గత రెండు నెలల్లో దేశంలో నిత్యావసర సరుకుల ధరలు 5 నుంచి 45 శాతం వరకు పెరిగాయి. దీని వల్ల ఒక్కో కుటుంబంపై రూ.1500 వరకు అదనపు భారం పడుతోంది. పెరిగిన ధరలు సామాన్యుడి నడ్డి - మిగతా3లో

ఆదివారం 11 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

"గంటా"తో "గంట" గడిపిన రాయల్ "మురళి".

అనంతపురం డెస్క్ అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం.





విశాఖపట్నంలో మాజీ మంత్రివర్యులు ప్రస్తుత భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాస్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి, రాయల్ మురళి.రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో రాయలసీమ జిల్లాల్లో బలిజ లకు రాజకీయ ప్రాధాన్యత వచ్చేటట్టు చూడాలని ఆయన కలిసి మొన్ననే మున్సిపల్ మినిస్టర్ నారాయణ ని బోండా ఉమా ని చిన్న రాజప్ప ని నిమ్మల రామానాయుడు ని కలిసి ఈ విషయాన్ని వాళ్ళ దృష్టికి తీసుకోవడం జరిగిందని అన్నారు.వాళ్లు సానుకూలంగా స్పందించి రాయలసీమ జిల్లాల్లో బలిజలకు ప్రాధాన్యత లేకుండా పోతావుంది కచ్చితంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో జిల్లా పరిషత్ చైర్మన్ లో మున్సిపల్ చైర్మన్లు మేయర్లు ఎంపీపీలు జెడ్పిటిసిలు సర్పంచులు స్థానాలను కచ్చితంగా సమర్థులకు పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్ననీనియర్ నాయకులకు గుర్తించి అవకాశం కల్పించాలని కోరడమైనది.

పురం... "చేతన"కు సౌదీలో అచేతన స్థానం..!!

.....రియాధ్‌లో ప్రతిష్ఠాత్మకమైన సమాఖ్యలో తెలుగు మహిళకు స్థానం.

.... సౌదీ రాజధాని లో... ఐ ఎస్ సి సమైక్యలో స్థానం సొంతం.

.... సత్య సాయి భక్తులు మాజీ ఆర్టీసీ డిపో మేనేజర్ జగదీష్ కుమార్తె... విదేశీ గడ్డపై స్వదేశానికి పేరు తెచ్చింది





హిందూపురం అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం.

ఇప్పటివరకూ కేవలం పురుషాధిక్యత కలిగిన సౌదీ అరేబియా రాజధాని రియాధ్‌లోని ప్రతిష్ఠాత్మకమైన ఐ.యస్.సి అనే ప్రవాస భారతీయ సంఘాల సమాఖ్యలో తాజాగా సత్యసాయి జిల్లా హిందూపురానికి సత్యసాయి భక్తులు రిటైర్డ్ ఆర్టీసీ డిపో మేనేజర్ జగదీష్ కుమార్తె చేతన జగదీష్ స్థానం దక్కింది. ఆకాశంలో సగం అవకాశాల లోనూ సగం అంటూ ఇంటా బయటా మహిళలు దూసుకుపోతున్నారు. అబల కాదు సబలలం అని అంటున్నారు. ఉద్యోగాలలోనే కాదు, సామాజిక జీవనంలోనూ పాత్రను కోరుకుంటున్నారు. ఇప్పటివరకూ కేవలం పురుషాధిక్యత కలిగిన సౌదీ అరేబియా రాజధాని రియాధ్‌లోని ప్రతిష్ఠాత్మకమైన ఐ.యస్.సి అనే ప్రవాస భారతీయ సంఘాల సమాఖ్యలో సత్యసాయి జిల్లాకు చెందిన మహిళకు స్థానం దక్కింది. భారతీయ ఎంబసీ ఆధ్వర్యంలో పని చేసే ఈ సంస్థలో అడుగిడిగిన తొలి మహిళగా చేతన జగదీష్ ఖ్యాతి పొందారు.వివిధ అంతర్జాతీయ, ప్రాంతీయ సదస్సులలో పర్యావరణ, వాతావరణ మార్పుల ఆంశాలపై వక్తగా చేతన పాల్గొన్నారు. సందర్భానుసారం భారతీయ మహిళల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తారనే పేరుపొందారు.ఒక్క సౌదీ అరేబియాయే కాకుండా మొత్తం గల్ఫ్ దేశాలలో స్త్రీ స్వావలంబనకు శ్రీకారం చుట్టిన సాటా (సౌదీ అరేబియా తెలుగు సంఘం) నాయకురాలిగా - మిగతా 3లో





బాబు ముందు... ఉరవకొండ రెండేళ్ల ప్రస్థానం..!!


నియోజకవర్గంలో రెండేళ్ల అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించిన ఆర్థిక మంత్రి

ఉరవకొండ అభివృద్ధి నివేదికను సీఎంకు అందజేసిన మంత్రి పయ్యావుల కేశవ్.

ఉరవకొండ అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం.

ఉరవకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అందజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉరవకొండ నియోజకవర్గంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు చేకూరిన

- మిగతా 3లో



చిరు ఉద్యోగుల.... సమ్మెకు ఇంటర్వెల్..!!

....ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెకు విరామం.

ఊపిరి పీల్చుకున్న రోగులు...- సిబ్బంది లేక పోగా రోగ నిర్ధారణకు డాక్టర్ల కష్టాలు.

ఈ కష్టాలు తీరేనా...!



పురం ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ... ప్రదీప్ విన్.

ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ముగ్గురు మధ్య మొనగాడు ప్రదీప్.

సీమ వార్త సాయంకాలం
ఆదివారం 11
అక్టోబర్ 2026

ముత్యాలమ్మ కు ఘన నివాళులు.

....పార్తివ దేహం పై పెద్ద ఎత్తున పూల మాలలు వేసి కుటుంబ సభ్యులు ను ఓదార్చిన రాజకీయ వేత్తలు.





రొద్దం అక్టోబర్ 11(సీమ వార్త సాయంకాలము) మండల ములోని పీ. రొప్పాలా గ్రామము లోని టీడీపీ సీనియర్ నాయకులు యస్. ఓబుళ నరసింహప్ప భార్య ముత్యాలమ్మ అనారోగ్యం తో శనివారం మృతి చెందడముతో రొద్దం మండలములోని మండల నాయకులు,కన్వీనర్ యమ్. నరహరి, మాధనాయుడు, ట్రైలర్ ఆంజనేయులు, పాత్రపల్లి నరసింహులు, అరుణ్ రెడ్డి, పవన్, శ్రీనాథ్, రామచంద్ర, సింగల్ విండో అధ్యక్షులు నీరుగంటి వీరాంజినేయులు,చెరుకూరు యస్. క్రిష్టప్ప, చోలేమర్రి మారెప్ప, నల్లూరు నాగరాజు, పీ యమ్. శంకర్, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరిలి వచ్చి పూల మాలలు ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే భర్త ఓబుళ నరసింహప్ప ను మరియు కుటుంబ సభ్యులు ను ఓదార్చి తెలుగు దేశం పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుంది అని ఓదార్చారు. ఈ కార్యక్రమం లో నీరుగంటి మారుతి,యస్. శ్రీరాములు, కే. కొల్లాప్ప, డీలర్ గోపీ,ఓ. నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్‌కో ఆర్డినేషన్ నిర్వాహక దళ్ మెంబర్ గా...రాయల్ రంగా.



గుంతకల్ అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం. గుంతకల్ నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ నిర్వహక దళ్ సభ్యునిగా రాయల్ రంగా ను ఎన్నుకోవడంపై ఆయన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధినేత ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి మరియు గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ వాసగిరి మణికంఠ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వచ్ఛతలో తాడిపత్రి టాప్

జిల్లా నుంచి ఢిల్లీ దాకా అవార్డుల పరంపర - 9 అవార్డులతో రాష్ట్రంలోనే నెంబర్ 1



తాడిపత్రి అక్టోబర్ 11 సాయంకాలం (సీమ వార్త): స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణ, పట్టణ అభివృద్ధిలో తాడిపత్రి పురపాలక సంఘం రాష్ట్రంలోనే నెంబర్ 1 గా నిలిచింది. జిల్లా స్థాయి నుంచి ఢిల్లీ వరకు, సీఎం నుంచి కేంద్రం వరకు ప్రశంసల వెల్లువతో ఏకంగా 9 ప్రతిష్టాత్మక అవార్డులు కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా బెస్ట్ సివిక్స్ మానేజ్మెంట్ ఆఫ్ టూరిజం డిష్టినేషన్ అవార్డును ఆంధ్రప్రదేశ్ లో ఏకైక మున్సిపాలిటీగా తాడిపత్రి సొంతం చేసుకుంది. రాజమండ్రిలో మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఈ అవార్డు లభించింది. మురుగునీటి శుద్ధి, పారిశుధ్య నిర్వహణలో విశేష కృషికి ఢిల్లీలో స్కోచ్ సిల్వర్ అవార్డు 2026 లభించింది. అలాగే జిల్లా స్థాయి స్వర్ణ మున్సిపాలిటీ అవార్డు 2026, రాష్ట్ర స్థాయి అత్యంత విశిష్ట నగర పురస్కారం, విద్యుత్ పొదుపులో అప్సెసీఎం గోల్డ్ అవార్డు , రాష్ట్ర స్వచ్ఛ నగరంగా స్వచ్ఛ సిటీ అవార్డు 2025 ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కైవసం చేసుకుంది. అంతేకాకుండా నాణ్యమైన పౌర సేవలకు ఐయస్ఓ 9001:2015, పర్యావరణ పరిరక్షణకు ఐయస్ఓ 14001:2015 మరియు ఐయస్ఓ గ్రీన్ అవార్డు లు ఈ నెల 8న లభించాయి. ఈ అవార్డులు తాడిపత్రి ప్రజలందరికీ అంకితమని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ విజయాల వెనుక మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, ప్రజల సమిష్టి కృషి మరియు మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అస్మిత్ రెడ్డి మార్గదర్శకత్వం ఉందని వెల్ఫేర్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది. అవార్డుల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సిబ్బంది సంబరాలు చేసుకుని మిఠాయిలు పంచుకున్నారు.

రొప్పాలా -కలిపి రోడ్డు పనులు పరిశీలించిన కూటమి నాయకులు.





రొద్దం అక్టోబర్ 11(సీమ వార్త సాయంకాలము) మండల ములోని పీ. రొప్పాలా కలిపి రోడ్డు పనులు జరుగుతుండడము అందిరికి తెలిసిన విషయమే. అయితే ఆదివారం మండల కన్వీనర్ యమ్. నరహరి ఆధ్వర్యంలో మండల కూటమి నేతలు మాధవ నాయుడు, ట్రైలర్ ఆంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు నీరుగంటి వీరంజి నేయులు, పాత్రపల్లి నరసింహులు, అరుణ్ రెడ్డి, పవన్, శ్రీనాథ్, రామచంద్ర, పరిశీలించారు. క్వాలిటీ నీ పరిశీలించారు. అలాగే త్వరగా పూర్తీ చేయాలన్నారు. క్వాలిటీ రాజీ పడకూడదన్నారు. నీరు సమృద్ధిగా వదిలి క్యూరింగ్ బాగా చేయాలన్నారు. ఇసుక, సీమెంట్, కంకర ఎంత వరకు మిక్సీంగ్ కలుపుతున్నారని విచారించారు. ఈ కార్యక్రమం లో యస్. క్రిష్టప్ప, మారెప్ప, నల్లూరు నాగరాజు, స్థానిక నాయకులు పీ యమ్ శంకర్, యస్. శ్రీరాములు,నీరుగంటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో మట్టి మాఫియా..!

....అధికార పార్టీ నేతల అండతోనే అక్రమ రవాణా..?

....రాజకీయ పలుకుబడితో అధికారుల మౌనం..?

....రాత్రివేళల్లో టిప్పర్లతో తరలింపు..

.....మూడు రోజుల్లో 500 టిప్పర్ల మట్టి తరలించినట్లు గ్రామస్తుల ఆరోపణ





నల్ల చెరువు అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం. మండల పరిధిలోని రాగన్నగారిపల్లి సమీపంలోని కోమిటివాని చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. రాత్రివేళల్లో టిప్పర్ల ద్వారా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల రాజకీయ అండ ఉందని, వారి పలుకుబడితోనే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

రోజుకు రూ.లక్షల్లో అక్రమ ఆదాయం..?

చెరువు నుంచి రోజూ 50 నుంచి 100 టిప్పర్ల మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక్కో టిప్పర్ మట్టిని రూ.4 వేల చొప్పున విక్రయిస్తున్నారని, ఈ లెక్కన రోజుకు రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు లావాదేవీలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. గత మూడు రోజుల వ్యవధిలో సుమారు 500 టిప్పర్ల మట్టిని తరలించినట్లు వారు చెబుతున్నారు. ఈ వ్యవహారం వెనుక అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు, వారి అనుచరుల ప్రమేయం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ లెక్కలు, మట్టి తరలింపునకు సంబంధించిన అనుమతుల వివరాలు, ఆరోపణల్లో రాజకీయ నాయకుల పాత్ర అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

రాత్రివేళల్లోనే రవాణా.. రాజకీయ అండతోనా..?

కోమిటివాని చెరువు నుంచి రాత్రి సమయాల్లో మట్టిని తవ్వి టిప్పర్లలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. శనివారం రాత్రి కూడా మట్టి తరలింపు జరుగుతుండగా స్థానికులు అడ్డుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడి కారణంగానే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. ఫిర్యాదు చేస్తే తమపై ఒత్తిళ్లు వస్తాయనే భయంతో కొందరు వెనుకాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత నాయకుల స్పందన తెలియాల్సి ఉంది.

అధికారుల పర్యవేక్షణ ఏదీ..?

చెరువులో మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల కారణంగానే అధికారులు స్పందించడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ అంశంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు స్పందించి, చెరువు పరిరక్షణపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలను నిర్ధారించాలని కోరుతున్నారు.సహజ వనరుల పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువులో తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే అక్రమ రవాణా వెనుక రాజకీయ నాయకులు లేదా వారి అనుచరుల ప్రమేయం ఉన్నట్లు తేలితే వారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో గాంధీ కట్ట దసరా ఉత్సవాలు - తొలిరోజు కలశ స్థాపన

బాలా త్రిపుర సుందరి రూపంలో దుర్గమ్మ దర్శనం



తాడిపత్రి అక్టోబర్ 11 సాయంకాలం: తాడిపత్రి పట్టణంలోని గాంధీ కట్టపై దసరా ఉత్సవ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. విగ్రహ ప్రతిష్ఠ, కలశ స్థాపన, ప్రత్యేక పూజలతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఉత్సవాలు భక్తుల్లో ఐక్యత, సోదరభావం, సేవాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ సమాజంలో సత్యం, న్యాయం కోసం నిలబడాలని పిలుపునిచ్చారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రసాద పంపిణీ ఉంటాయని, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ, అధ్యక్షులు రంగనాథరెడ్డి, ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, నారాయణస్వామి, గంగరాజు, అనంత శివారెడ్డి, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, సాయికిరణ్, మహేంద్ర, కార్యదర్శులు రఘు, వేణు, సతీష్, సభ్యులు జగదీష్, మణిదీపు, భరత్, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురం... "చేతన"కు సొదీలో అచేతన స్థానం..!!

-మొదటిపేజీ తరువాయి

ఉన్న ఆమె ముక్కుసూటిగా మాట్లాడే నాయకురాలిగా పేరొందారు. యూనిఫాం ధరించి నెత్తిపై టోపి పెట్టి అగే ముఢ్ అంటూ పురుషుల మెజార్టీలో కవాతు చేసే ఎన్.సి.సిలో మహిళలు అసలు కనిపించని కాలంలో ఆమె చేరడమే కాకుండా దాని ఉత్తమ కమాండర్‌గా ప్రతిష్ఠాత్మక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా పొందారు.

చిరు ఉద్యోగుల....సమ్మెకు ఇంటర్వెల్..!!

పుట్టపర్తి డెస్క్, అక్టోబర్ 11 సీమవార్త సాయంత్రం. నలభై ఏళ్లుగా అంగన్వాడి కార్యకర్తలు, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా చిరు ఉద్యోగుల ఆందోళనలు మరోసారి తెరపైకి వచ్చాయి. వాత్సవానికి ఇలాంటి చిరు ఉద్యోగులు సమ్మె చేస్తే పాలకులు బుజ్జగించడం, అనుమతించడం లాంటి చర్యలు తీసుకోవడం లేదు. కేసులను బనాయించడం, గృహనిర్భంధంలో ఉంచడం, దయాదాక్షిణ్యాలు లేకుండా లాఠీ చార్జీ చేయడం, షో కాజ్ నోటీసులు జారీ చేసి ఉద్యోగం నుండి తొలగిస్తామని భయపెట్టడం నిరంతరం జరుగుతున్న ప్రక్రియ. జీవనవ్యయ ప్రమాణంలో ఎంతో వ్యత్యాసం ఉన్నా కాంటాక్ట్ ఉద్యోగులు ఆకలితో అలమటిస్తూ అడిగే హక్కులేకుండా జీవిస్తున్నారు. మానవత్వం కరువైన పాలకులు వాళ్లకు తాబేదార్లుగా ఉన్న కాంట్రాక్టర్లకు అండగా నిలుస్తున్నారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది.వారి గాడు చూసి అయ్యో పాపం అనే వారు కూడా లేరు. అయితే న్యాయపోరాటంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నా ఐదు రోజులు కొనసాగింది.వారు ప్రభుత్వానికి తమ నిరసనకు వివిధ రకాలుగా వ్యక్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డీఎంహెచ్ఓ) కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చుని ఆందోళన చేపట్టారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా, కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువ సమయం విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు మాత్రం నామమాత్రపు వేతనాలు అందుతున్నాయని కాంట్రాక్ట్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.. శాశ్వత ఉద్యోగులతో సమానంగా, కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువ సమయం విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు మాత్రం నామమాత్రపు వేతనాలు అందుతున్నాయని కాంట్రాక్ట్ సిబ్బంది తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 'సమాన పనికి సమాన వేతనం' విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ.విధంగా వారు చేసిన ఆందోళన ఫలితంగా రోగులు నానా ఇబ్బందులు పడ్డారు. డాక్టర్లు వైద్యసేవలు అందచేసిన రోగికి వ్యాధినిర్ధారణ చేయాలన్నా, రక్ష పరీక్ష లు చేయాలన్నా. జ్వరతీవ్రత చూడాలన్నా, సుగర్, రక్తపోటు లాంటివి బెడ్ పై ఉన్న రోగికి సంబంధించిన సమాచారం తెలుసుకోవాలన్నా ఇలాంటి కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సేవలే శరణ్యం..ఈ వాస్తవాన్ని గుర్తించి ప్రభుత్వం వారి ప్రధాన డిమాండ్లను నెరవేర్చడం బాధ్యతగా భావించాల్సి ఉంది.

బాబు ముందు... ఉరవకొండ రెండేళ్ల ప్రస్థానం..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రయోజనాలను సమగ్రంగా పొందుపరుస్తూ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు మంత్రి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రగతి నివేదికగా, ప్రోగ్రెస్ కార్డుగా ఈ పుస్తకం ఉపయోగపడుతుందని తెలిపారు.ఉరవకొండకు తాగునీటి సదుపాయం, హంద్రీ–నీవా కాలువ వెడల్పుతో రైతులకు కలిగిన ప్రయోజనాలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, నూతన ప్రభుత్వ భవనాల మంజూరు సహా వివిధ రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఇందులో పొందుపరిచినట్లు ముఖ్యమంత్రికి వివరించారు.అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, వాటి పురోగతి, ప్రజలకు చేకూరుతున్న ప్రయోజనాలను కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసానికి, కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి, వికాసానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా ఎమ్మెల్యేలు ఈ తరహా అభివృద్ధి నివేదికలు, ప్రోగ్రెస్ కార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని అభిప్రాయపడ్డారు.ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వివిధ అభివృద్ధి పనులు, సాగునీటి లిఫ్ట్ ప్రాజెక్టుల మంజూరుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు కృతజ్ఞతలు తెలిపారు.

పురం ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ...ప్రదీప్ విన్.

హిందూపురం అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం.

హిందూపురంలో ఆదివారం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన ముగ్గురిలో 07 ఓట్ల మెజార్టీతో ప్రదీప్ విజయం సాధించాడు. ప్రదీప్ కు 28 ఓట్లు రాగా ఆయన సమీప ప్రత్యర్థి అంజప్పకు 21 ఓట్లు వచ్చాయి. మూడో స్థానంలో ఉన్న ప్రశాంత్ కు 06 ఓట్లు పడ్డాయి. కోశాధికారి పదవికి పోటీ చేసిన ఇద్దరి లో లక్ష్మిరెడ్డి 03 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. లక్ష్మి రెడ్డికి 29 ఓట్ల రాగా ఆయన సమీప ప్రత్యర్థి గిరీష్ బాబుకు 26 ఓట్లు పడ్డాయి. నామినేషన్ల ఉపసంహరణ రోజే అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన వి బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అధ్యక్షులుగా ఎన్నికైన బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రదీప్, కోశాధికారిగా ఎన్నికైన లక్ష్మి రెడ్డి లకు కౌంటింగ్ అనంతరం ఫైవ్ మెన్ కమిటీ డిక్లరేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

పంచాయితీ కన్వీనర్ భార్య ముత్యాలమ్మ కు... ఎంపీ తనయుడు ఘన నివాళి



రొద్దం అక్టోబర్ 11(సీమ వార్త సాయంకాలము) మండలం లోని పెద్దమంతూర్ రొప్పాలా గ్రామానికి చెందిన టీ డీ పీ పంచాయితీ కన్వీనర్ యస్. ఓబుళ నరసింహప్ప భార్య ముత్యాలమ్మ అనారోగ్యముతో శనివారం మృతి చెందగా హిందూపురం పార్లమెంట్ మెంట్ సభ్యులు బీకే. పార్థసారథి తనయుడు బీకే. సాయి కళ్యాణ్, మరియు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, మాజీ జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు హాజరై పార్తివ దేహం పై పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కుటుంబ సభ్యులతో కొన్ని విషయాలు అడిగి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు రాము, కసప్ప చెరుకూరు హనుమప్ప, నీరుగంటి మంజు, ఓలన్నగారి నరసింహప్ప, పీ.కొత్తపల్లి మాజీ సర్పంచ్ జీ. పీ. వెంకటరమణ ప్ప తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లిలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



సోమందేపల్లి అక్టోబర్ 11 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య దంపతులు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో జెండా ఆవిష్కరణ కలిసస్థాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాతం, క్షీరాభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సీమ వార్త సాయంకాలం
ఆదివారం 11
అక్టోబర్ 2026

35వ వార్డు సుందరయ్య నగర్‌లో 'చాయ్ పే చర్చ' కార్యక్రమం





వార్డ్ ఇంచార్జ్ చరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డులలో బిజెపి నాయకుల పర్యటన.

ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న బీజేపీ నాయకులు

వార్డులలోని సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు

చాయ్ పే చర్చ కార్యక్రమం పై ప్రజల నుండి మంచి స్పందన

ధర్మవరం రూరల్ అక్టోబర్ 11 సీమ వార్త సాయంకాలం : ధర్మవరం పట్టణంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలోని 35వ వార్డు సుందరయ్య నగర్ మరియు డి.ఎల్.ర్ కాలనీలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ , 35వ వార్డు ఇన్‌చార్జ్ చరణ్ కుమార్ రెడ్డి స్థానిక ప్రజలను నేరుగా కలిసి, వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వారి రోజువారీ ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ తమ వార్డులో వీధిలైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయని, నీటి సరఫరా కూడా బాగానే ఉందని తెలిపారు. అయితే డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్ల నిర్మాణం ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని బీజేపీ నాయకులకు విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యలపై స్పందించిన పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన డ్రైనేజీ, రోడ్ల సమస్యలను గౌరవ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, పట్టణ అభివృద్ధికి నిరంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని చెప్పారు.'చాయ్ పే చర్చ' కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి వారధిగా నిలవడమేనని ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ, స్థానిక సమస్యలను సంబంధిత నాయకులు మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ధర్మవరం పట్టణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు మరింత బలోపేతం కావడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పాన్ని బీజేపీ నాయకులు మరోసారి చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, 35 వార్డ్ ఇంచార్జ్ చరణ్ కుమార్ రెడ్డి, పి.రమణ రెడ్డి, డోలా రాజారెడ్డి, 27వ వార్డు ఇంచార్జ్ మధుసూదన్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి నబి రసూల్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నాగభూషణాచారి, చెన్నా ఆదినారాయణ, గాండ్లపర్తి మల్లికార్జున, రాజశేఖర్ రెడ్డి, ఒబీసీ పట్టణాధ్యక్షులు మహేష్ ప్రజాపతి, అమీర్, బండ్లపల్లి రాజు, ఆదిరెడ్డి, ప్రమోద్ కుమార్, మంజునాథ్, చంద్రశేఖర్ గౌడ్,శేఖర, ఈశ్వర్ నాయక్ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి పర్వదినాన.... 100 మారేడు మొక్కల పంపిణీ.

రాజయోగి భాస్కర్ నాయుడు చేతుల మీదుగా అందజేత.

పుట్టపర్తి అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం. శరన్నవరాత్రి పుణ్య తిథిని పురస్కరించుకొని, ప్రముఖ పర్యావరణ వేత్త, రాజయోగి డా. భాస్కర్ నాయుడు మాస్టర్ చేతుల మీదుగా 100 మారేడు, నేరేడు రావి మొక్కలను పుట్టపర్తి సత్యమ్మ గుడి దగ్గర భక్తులకు, ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

మారేడు (బిల్వ) మొక్క యొక్క విశిష్టత:
ఆధ్యాత్మికంగా: పరమశివునికి అత్యంత ప్రీతికరమైన పత్రం మారేడు దళం. ఒక మారేడు దళం శివలింగంపై పెడితే కోటి జన్మల పుణ్యం వస్తుందని శాస్త్రం చెబుతోంది. ఇంట్లో మారేడు చెట్టు ఉంటే ఆ ఇంట్లో లక్ష్మీకటాక్షం, సానుకూల శక్తి ఉంటుంది.ఆరోగ్యపరంగా:లి మారేడు దళాలు, ఫలాలు సంజీవని లాంటివి.ఆకులు:లి షుగర్, కీళ్ల నొప్పులు, జ్వరానికి దివ్యౌషధం. రోజూ 2 ఆకులు నమిలితే రక్తం శుద్ధి అవుతుంది. **పండు:** జీర్ణశక్తిని పెంచుతుంది, వేడిని తగ్గిస్తుంది, గుండెకు బలాన్నిస్తుంది. విరేచనాలు, అజీర్తికి అమోఘమైన మందు. వేరు:లి ఆయుర్వేదంలో దశమూలాలలో ఒకటి.పర్యావరణంగా:లి మారేడు చెట్టు 24 గంటలు అత్యధిక ప్రాణవాయువు (ఆక్సిజన్) విడుదల చేస్తుంది, వాయు కాలుష్యాన్ని పీల్చుకుంటుంది. 100 సంవత్సరాలు జీవిస్తుంది. ఈ సందర్భంగా డా. భాస్కర్ నాయుడు మాస్టర్



మాట్లాడుతూ... "నవరాత్రి అంటే ప్రకృతిని పూజించడం. మొక్కను నాటడం కంటే గొప్ప పూజ లేదు. ప్రతి ఒక్కరూ ఇంట్లో ఒక మారేడు మొక్క నాటితే, ఆ ఇంటికి శివయ్య ఆశీస్సులు, ఆరోగ్యం రెండూ లభిస్తాయి. మొక్కలు నాటండి – మహాదేవుని రక్షణ పొందండి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు సుధాకర్ అల్లాబకాష్ నపలువురు భక్తులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న....ఫైన్ రైస్‌ను సద్వినియోగం చేసుకోండి

....రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) చైర్మన్ జి. సురేష్ కుమార్

పుట్టపర్తి ,అక్టోబర్ 11 సీమ వార్త సాయంత్రం. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్లతో పాటు మొబైల్ వాహనాల ద్వారా ఫైన్ రైస్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) చైర్మన్ జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరకు అందిస్తున్న ఫైన్ రైస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో, మొబైల్ వాహనాల ద్వారా ఫైన్ రైస్‌ను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు సబ్సిడీ ధరలకు బియ్యం లభించే అవకాశం



కలుగుతోందన్నారు.

లివినియోగదారుల తరపున కృతజ్ఞతలు
వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఫైన్ రైస్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, సివిల్ సప్లైస్ కమిషనర్ శ్రీ కె. కన్నబాబు గారికి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సురేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


ప్రతి జిల్లాలో వినియోగదారుల సంఘాలు చొరవ చూపాలి
ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ఫైన్ రైస్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల వినియోగదారుల సంఘాల నాయకులు చొరవ తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు బజార్లలో, మొబైల్ వాహనాల ద్వారా ఫైన్ రైస్ ఎక్కడ లభిస్తుందో ప్రజలకు తెలియజేసి, ప్రభుత్వ పథకం ప్రయోజనాలు అర్హులైన వినియోగదారులకు చేరేలా కృషి చేయాలని సూచించారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలపై వినియోగదారుల సంఘాలు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు సహకరించాలని సురేష్ కుమార్ కోరారు.

పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగిన బీజేపీ నేతలు

మహిళా కార్మికులకు చీరలు పంపిణీ, ఘన సన్మానం

తాడిపత్రి అక్టోబర్ 11 సాయంకాలం (సీమ వార్త): దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా తాడిపత్రిలో బీజేపీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు.
బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వాన కమిటీ సభ్యులు జంగంరెడ్డి అంకాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మహిళా పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి, చీరలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ

పిలుపునిచ్చిన స్వచ్ఛ భారత్ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం చేపడుతున్నామని, తెల్లవారుజామునే లేచి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులే నిజమైన హీరోలని కొనియాడారు. ఎండ, వాన, చలి అని లేకుండా ప్రజల ఆరోగ్యం కోసం కష్టపడుతున్న వారి సేవలు సమాజానికి



ఆదర్శమని, వారి సంక్షేమం కోసం బీజేపీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ దినేష్ కుమార్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు చెన్న రంగనాయకులు, మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శి జమాల్ వలి, పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ



సోమందేపల్లి అక్టోబర్ 11 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని నడిమిపల్లి పంచాయతీ పరిధిలోని పోలేపల్లిలో అభివృద్ధి పనులకు నాయకులు, అధికారులు భూమిపూజ నిర్వహించారు. పోలేపల్లి నుంచి రాచపల్లి వరకు రూ.73 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అదేవిధంగా హెచ్ఎన్ఎస్ కాలువ నుంచి నడిమిపల్లి చెరువుకు వెళ్లే ఫీడర్ కాలువ మరమ్మతులకు భూమిపూజ చేశారు.ఈ పనులతో గ్రామీణ రహదారులు, సాగునీటి సదుపాయాలు మెరుగు పడనున్నాయి. అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని గ్రామస్థులు, నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, ఏఈ రవికుమార్‌తో పాటు పలువురు నాయకులు, అధికారులు,గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి చొరవ తో... మాగే చెరువు లో కొత్త రోడ్లు.

భూమి పూజ చేసిన... సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్.



సోమందేపల్లి అక్టోబర్ 11 సీమ వార్త సాయంకాలం. మండల కేంద్రంలోని మాగేచెరువు గ్రామంలో ఆదివారం రూ "1 కోటి 55 లక్షల రూపాయలతో ఎస్సీ కాలని చింతమాను నుండి చెన్నాపురం మెయిన్ రోడ్ వరకు సి.సి రోడ్ మరియు బిట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాలతో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ మరియు ఎన్డీఏ కూటమి మండల నాయకులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు ఈ రోడ్డు కోసం ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నపటికీ రోడ్డు నిర్మాణం జరగలేదని నేడు మంత్రి ఆశీస్సులతో ఎన్నికల హామీలో ఇచ్చిన హామీ మేరకు నేడు భూమి పూజ చెయ్యడం చాలా సంతోషంగా ఉన్నదని తెలియజేశారు. ఈ బిట్ రోడ్ నిర్మాణం పూర్తి అయితే మాగేచెరువు,రంగేపల్లి, చెన్నాపురం గ్రామాల మధ్య రాకపోకలకు అణువుగా ప్రజలకు సౌకర్యం గా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,నాయకులు సిద్ధలింగప్ప, రామకృష్ణ, శ్రీరాములు, శరత్ చంద్ర రెడ్డి,వడ్డీ సూరి,ఈ.రవికుమార్, బి నరసింహులు, నాగరాజు, పూల వెంకటేష్,చెన్నాపురం అంజి,శేషప్ప, యం.తిమ్మయ, తిమ్మయ్య,భాస్కర్, బూత్ కన్వీనర్లు అరవింద్, నరసింహమూర్తి, అల్లబకాష్, కొల్లప్ప, అంజి, డీలర్ ఆనంద్, శంకరప్ప, నవీన్, అనిల్, హరి, సోమందేపల్లి శంకర, రాము,హనుమంతప్ప, రవి, రామాంజి , అశోక్,నారాయణప్ప, అంజినప్ప, కొత్తపల్లి హనుమంతు, అంజి, హనుమంతప్ప, ఓన్నూర్ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయశంకర్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజినేయులు, మహిళలు రాజమ్మ,యానిమేటర్ సుబ్బలక్ష్మమ్మ మరియు పంచాయతీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నడింపల్లి చెరువు ఆయకట్టు పనులు శరవేగం



సోమందేపల్లి అక్టోబర్ 11 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని నడింపల్లి గ్రామంలో చెరువు ఆయకట్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మండల కన్వీనర్ వెంకటేష్ జేసీబీకి పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.ప్రతి చెరువుకూ నీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.రైతులకు సాగునీరు అందించి పంటలు సమృద్ధిగా పండించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.చెరువుల అభివృద్ధితో ఆయకట్టు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా చెరువు పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మాజీ మండల కన్వీనర్ సిద్ద లింగప్ప వడ్డే సూరి తదితరులు పాల్గొన్నారు.

దసరా శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజు బాలత్రిపుర సుందరీ దేవిగా దర్శనం ఇవ్వడం జరిగింది



అమడగూరు(సీమ వార్త) అక్టోబర్ 11 మండల కేంద్రంలో వెలిసినటువంటి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజు బాలత్రిపురసుందరి దేవి గా దర్శనం ఇవ్వడం జరిగింది స్వామి వారిని దర్శించుకోవడానికి పక్క రాష్ట్రమైన బెంగళూరు నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు దర్శనం చేసుకొని తమ ముక్కుబడులను తీర్చుకోవడం జరిగింది అదేవిధంగా సోమవారం అన్నపూర్ణ దేవిగా దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి పూజారులు ప్రసాద్ గణేష్ తెలిపారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881